సదస్సులో మాట్లాడుతున్న వ్యవసాయ శాస్త్రవేత్త మమత

వరిసాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి

ఆత్మకూరు(ఎం), డిసెంబర్ 13 : రైతులు వరి సాగులో యాజమాన్య పద్ధతులు తప్పని సరిగా పాటించాలని జిల్లా వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. బుధవారం మండలంలోని పల్లెర్ల రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతులకు వరి సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి ఏరువాక వ్యవసాయ శాస్త్రవేత్తలు మమత, అనిల్‌కుమార్, మధుశేఖర్ మాట్లాడుతూ రైతులు పంటల సాగులో వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి, ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, ఏఈఓ సరిత, పీఏసీఎస్ డైరెక్టర్ నర్సింహ, రైతులు పాల్గొన్నారు.

తాసీల్దార్ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం ఇస్తున్న ప్రజాసంఘాల జేఏసీ నాయకులు

స్టోన్ క్రషర్స్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

బొమ్మలరామారం, డిసెంబర్ 13 : మండలంలోని పలు గ్రామాల్లోని స్టోన్ క్రషర్ల వద్ద బ్లాస్టింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం తాసీల్దార్ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మైలారం జంగయ్య మాట్లాడుతూ మండలంలోని రాంలింగంపల్లి, పెద్దపర్వతాపూర్, తిరుమలగిరి, నాగినేనిపల్లి, మర్యాలలో స్టోన్ క్రషర్ వద్ద నింబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్‌లు నిర్వహిస్తుండడంతో ఇండ్లు ధ్వంసమవుతున్నాయన్నారు. వంద ఫీట్ల లోతులో బ్లాసింగ్‌ను నిర్వహించడం వల్ల వ్యవసాయ బోర్లు పూడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. అధికారులు స్టోన్ క్రషర్స్ నిర్వాహకులపై చర్యలు తీసువాలని, దెబ్బతిన్న ఇండ్లకు నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో వట్టిపల్లి సుదర్శన్, ఊట్ల రమేశ్, మైలారం నర్సింహ, సుంచు యాదగిరి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME

I AFIFA ANJUM W/O AZEEM MAHAMMAD R/o 22-27, BABANSAHEB GUDEM, NAKREKAL TOWN CHANGED MY NAME TO MISKIN MD VIDE AFFIDAVIT DATED 12-12-2023 SWORN BEFORE NOTARY M LENIN BABU

NLG-

FLAT FOR SALE

★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

WANTED

★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1)
శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటమని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ సల్లగొండ.
సల్లగొండ : 9182777626 | సల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలగూడ : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలుపునూరి : 9182777638

విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించాలి

- రాష్ట్ర మానిటరింగ్ అధికారులు శ్రీహరి, మల్లికార్జున్

మాట్లాడుతున్న రాష్ట్ర మానిటరింగ్ అధికారి శ్రీహరి

గుర్రంపోడ్, డిసెంబర్ 13: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించాలని రాష్ట్ర మానిటరింగ్ అధికారులు శ్రీహరి, మల్లికార్జున్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి ఉపాధ్యాయుల శిక్షణ సమావేశంలో వారు మాట్లాడారు. విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించడంతో వారు అన్ని సబ్జెక్టుల్లో విద్యా ప్రమాణాలను సులభంగా సాధిస్తారని అన్నారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా చదవడం, రాయడం, చతుర్విద ప్రక్రియలు చేయించడంలో ఉపాధ్యాయులు పిల్లలకు అర్థమయ్యేలా బోధనలో మెళకువలు పాటించాలని సూచించారు. ప్రస్తుతం అమలు జరుగుతున్న అకాడమిక్ బబుల్లో నెల రోజుల పాటు ఆరు అం శాలను అమలుచేసే బాధ్యత టీచర్లదేనని అన్నా రు. టీచర్ సపోర్టింగ్ గ్రూపులో విద్యార్థుల్లో సామర్థ్యాల సాధనకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. తొలిమెట్టు ప్రగతిని ఎఫ్ఎల్ఎన్ఎ యాప్‌లో నమోదు చేయాలని కోరారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా టీఎల్ఎంను ఉపయోగించి బోధించాలని సూచించారు. టీచర్లు గ్రామస్తులు, తల్లిదండ్రులతో మంచి సంబంధాలు కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి రామచంద్రయ్య, సీఎంఓ వీరయ్య, మండల విద్యాధికారి తరి రాములు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అయిటిపాములు యాదగిరి, రిసోర్స్ పర్సన్ యాదగిరి పాల్గొన్నారు.

హాలియాలో నిరసన ర్యాలీ చేస్తున్న ఆటో డ్రైవర్లు

ఉపాధి కోల్పోతున్నాం.. న్యాయం చేయాలి

- మహా లక్ష్మి పథకంతో రోడ్డున పడుతున్నాం
- వందలాది కుటుంబాల పొట్టన కొట్టొద్దు
- హాలియాలో ఆటో డ్రైవర్ల ఆందోళన భారీ ర్యాలీ, ధర్నా

హాలియా, డిసెంబర్ 13: ఆటో డ్రైవర్లకు కూడా రాష్ట్ర ప్రభుత్వమే ఉపాధి చూపించాలని ఆటో డ్రైవర్లు డిమాండ్ చేశారు. బుధవారం హాలియాలో ఆటో డ్రైవర్లు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం హాలియా ప్రధాన సెంటర్‌లో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం పేరుతో కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో తమ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తే ఏదో మంచి జరుగుతుంది అనుకుంటే తమ పొట్ట మీద కొట్టారని అన్నారు. దేవరకొండ, నాగార్జునసాగర్, సూర్యాపేట, పేరూరు రూట్ల ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

హుజూర్‌నగర్ రూరల్, డిసెంబర్ 13 : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని వేపలసింగారంలో సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హుజూర్‌నగర్‌లోని చింతలజజార్‌కు చెందిన నారంశెట్టి అంజి (42) లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. మంగళవారం రాత్రి పనిపై మేళ్లచెరువుకు చెందిన లారీ యాజమాని బైక్ తీసుకుని వెళ్తుండగా వేపల సింగారం సమీపంలో బైక్ అదుపు తప్పి వ్యవసాయ పొలంలోకి వెళ్లింది. పెన్సింగ్ స్తంభం తలకు బలంగా తగలడంతో అంజి అక్కడికక్కడే మృతి చెందాడు.

ఇన్‌స్టాగ్రామ్ పరిచయం.. మైనర్ బాలిక అదృశ్యం

కేసు నమోదు చేసిన పోలీసులు

నిడమనూరు, డిసెంబర్ 13: ఇన్‌స్టాగ్రాంలో పరిచయంతో ఓ మైనర్ బాలిక అదృశ్యమైన సంఘటన నిడమనూరు మండల కేంద్రంలో వెలుగుచూసింది. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఓ మైనర్ బాలిక పదో తరగతి చదువుతోంది. ఆ బాలికను తల్లి కూలి చేసి చదివిస్తోంది. ఈ నేథ్యంలో ఇన్‌స్టాగ్రామ్‌లో పెద్దవూర మండలానికి చెందిన యువకుడితో పరిచయం ఏర్పడింది. దాంతో నిత్యం వారు చాటింగ్‌లో మునిగి తేలారు. 10 రోజుల క్రితం సదరు బాలిక అదృశ్యమైంది. ఈమేరకు ఆమె తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయ గా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు.

విస్తుపోయే నిజాలు...

మైనర్ బాలిక అదృశ్యానికి సంబంధించి పోలీసుల విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో పెద్దవూరకు చెందిన ఓ మైనర్ బాలుడి (9 వ తరగతి)తో పరిచయం ఏర్పడింది. కొన్నిరోజుల క్రితం మైనర్ బాలిక ఆ బాలుడి ఇంటికి వెళ్లింది. కాగా బాలుడి తరపు బంధువులు బాలికను ఆమె తల్లికి అప్పగించినట్లు తెలిసింది. అయితే బాలిక మరో ఇద్దరితోనూ చాటింగ్‌లో ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. కాగా సదరు బాలిక ఆచూకీ కోసం పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. సామాజిక మాధ్యమా ల్లో పరిచయాల కారణంగా ఆకర్షణకు గురవుతున్న బాలికలు ఇన్‌స్టాగ్రామ్ ప్రేమ పేరుతో ఇంటి నుంచి వెళ్లిపోతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో కూడా ఫేస్‌బుక్‌లో పరిచయమైన వ్యక్తి కోసం తుమ్మడం గ్రామానికి చెందిన మైనర్ బాలిక అదృశ్యమైన సంఘటన వెలుగు చూసింది. మైనర్ బాలిక అదృశ్యం విషయమై ఎస్ఐ గోపాల్‌రావు వివరణ కోరగా బాలిక అదృశ్యం పై మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బాలిక ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు వివరించారు.

డాక్టరేట్ పట్టా అందుకుంటున్న లక్ష్మణ్

ఆత్మకూరు(ఎం)వాసికి ఓయూ డాక్టరేట్

ఆత్మకూరు(ఎం), డిసెంబర్ 13 : మండల కేంద్రానికి చెందిన మజ్జిగ లక్ష్మణ్‌కు ఓయూ డాక్టరేట్ లభించింది. మండలంలోని పల్లెర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఆయన గ్రామీణ ప్రాంతంలో సమాచార హక్కు చట్టం 2005 పని తీరు, విధానంపై చేసిన పరిశోధనకు బుధవారం డాక్టరేట్ పట్టాను హెచ్ఓడీ అరుణజ్యోతి, సూపరిండెంట్ బాలబ్రహ్మచారి చేతుల మీదుగా అందుకున్నారు. లక్ష్మణ్‌ను ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

ఎంపీడీఓకు వినతిపత్రం అందిస్తున్న బొమ్మలరామారం గ్రామ యువకులు

చర్చి నిర్మాణాన్ని అడ్డుకోవాలని ఎంపీడీఓకు వినతి

బొమ్మలరామారం, డిసెంబర్ 13 : మండల కేంద్రంలోని బీసీ కాలనీలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న చర్చి పనులను అడ్డుకోవాలని బొమ్మలరామారం యువజన సంఘాల సభ్యులు బుధవారం ఎంపీడీఓ సరితకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జూపల్లి బాలరాజు, ముఖ్యర్ల గణేశ్, బైరబోయిన సాయియాదవ్, గుండోజి భూపాల్, కేశవదాసు సాయి, ఆరే సంతోష్ పాల్గొన్నారు.

విద్యార్థుల పాలం బాట

నేరేడుచర్ల, డిసెంబర్ 13 : నేరేడుచర్ల ఫినాకిల్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి బుధవారం పొలం బాట పట్టారు. భూమి కొలతల పాత్యాంశాలను క్షేత్రస్థాయి అనుభవం ద్వారా నేర్చుకుంటూ దూరాలు, కోణాలు, ఎత్తులు మొదలగు వాటిని తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఫినాకిల్ విద్యా సంస్థ చైర్మన్ మదార్ పాల్గొన్నారు.